క్లుప్తంగా

ఉపాధ్యాయులకు సన్మానం



లాలపల్లిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

ఎలిగేడు: లాలపల్లిలోని ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు బొల్లం ప్రవీణ్, సునీత బదిలీపై వెళ్తుండగా.. పాఠశాలలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచులు బాసంపల్లి కొండయ్య, సింగిరెడ్డి ఎల్లవ్వ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిగుర్ల క్రాంతికుమార్, సింగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న హరికృష్ణ పదోన్నతిపై వెళ్తుండగా.. సోమవారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హరికృష్ణను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. హెచ్ఎం దేవేందర్‌రావు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు..



సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం ఘనంగా సన్మానించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ, వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, పెద్దంపేట్ ఎంపీటీసీ కొలిపాక శరణ్యను శాలువాలతో సన్మానించారు. నాయకులు కల్వచర్ల కృష్ణవేణి, పీటీస్వామి, నడిపెల్లి మురళీధర్‌రావు, మారుతి, అచ్చె వేణు, చెలకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు..



మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం: ముత్తారం మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్, వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్‌రావును సోమవారం బీఆర్ఎస్ మండల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఇటీవల పదవీ విరమణ పొందగా.. వారి సేవలను పలువురు కొనియాడారు. నాయకులు చల్ల సమ్మయ్య, అలువోజ్ రవీందర్, బేద సంపత్, కలవేన బాలమల్లు, గుజ్జుల రాజిరెడ్డి, రాగుల రవి తదితరులు పాల్గొన్నారు.

వర్షం.. రైతన్న హర్షం



జూలపల్లిలో కురుస్తున్న వర్షం

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు దాటినా.. ఇంతవరకు సరైన వాన లేక రైతులు ఇబ్బందులు పడ్డారు. సోమవారం కురిసిన వర్షంతో వ్యవసాయ పనులు మరింత ఊపందుకోనున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎలిగేడు: ధూళికట్ట, ముప్పిరితోట తదితర గ్రామాల్లో సోమవారం ఓ మోస్తారు వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో వ్యవసాయ బావుల ఆధారమున్న రైతులు వరి నాట్లు ప్రారంభించగా.. వరి సాగుకు పొలాలను దుక్కులు దున్నుకునేందుకు వాన ఉపయోగపడుతుందని రైతులు పేర్కొంటున్నారు.

పోలీసుల అదుపులో పేకాట రాయుళ్లు

గోదావరిఖని: స్థానిక గంగానగర్ లారీ ట్రాన్స్‌పోర్టు సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని సోమవారం రాత్రి గోదావరఖని వన్‌టౌన్ పోలీసులు అదుపులో తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.7వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి, జీలకుంట గ్రామాల్లో ఎస్సై జి.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ వైపునకు వెళ్లే పలు వాహనాలను ఆపారు. అనుమతి పత్రాలు లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.

ఎరువుల దుకాణాలు..

రామగిరి: మండలంలోని ఎరువుల దుకాణాలను ఇన్‌చార్జి ఏవో బండి ప్రమోద్‌కుమార్ తనిఖీ చేశారు. స్టాక్, ఎరువుల వివరాలను తెలుసుకున్నారు.







మంథని: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు, సుల్తానాబాద్‌లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు, రామగుండం: అక్బర్‌నగర్ ఉర్దూ మీడియంలో..

వైఎస్సార్‌కు ఘన నివాళి

మంథని: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమాదేవి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు ఊదరి శంకర్, కుడుదుల వెంకన్న తదితరులున్నారు.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా గాంధీభవన్‌లో రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న కార్యకర్తను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అభినందించారు.

సుల్తానాబాద్: వైయస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాల్సిన అవసరముందని పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేశారు. పూసాల రోడ్డు సమీపంలో అమృత చిల్డ్రన్స్ ఆస్పత్రిని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ కల్లేపల్లి జానీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంతోపాటు అక్బర్‌నగర్ ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్వహించారు. అంతర్గాం మండల ఇన్‌చార్జి పెండ్రు హన్మాన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాజియాసుల్తానా, ఉరిమెట్ల రాజలింగం, అప్పాల రాజేందర్, కొదురుపాక పవన్, గజెల్లి శంకర్, రాపోలు మాధవరావు తదితరులున్నారు.

ధర్మారం: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో నివాళి అర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, మండల యువజన అధ్యక్షుడు సోగాల తిరుపతి, పాలకుర్తి రేణుకాదేవి, కొత్త నర్సింహులు, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశంగౌడ్, దేవి జనార్దన్, బొల్లి స్వామి, మణిశర్మ, వేణుమాధవ్, కాంపెల్లి రాజేశం, పోనవేని స్వామి, దేవి లావణ్య, కంసాని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, కార్పొరేటర్ సాగంటి శంకర్, కిషన్‌నాయక్, యాదగిరి తిరుపతి, దేవనపల్లి చక్రపాణి, అన్వర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో మహిళా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాలకుర్తి: మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బసంత్‌నగర్ బస్టాండ్ వద్ద నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, కన్నాల సింగిల్‌విండో చైర్మన్ బయ్యపు మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమేశ్, నాయకులు పర్శవేని శ్రీనివాస్, పాత రవీందర్, ఓడ్నాల సురేష్, దేవనందుల రాజమౌళి, సత్తయ్య, బాలసాని కుమార్ తదితరులు పాల్గొన్నారు. పుట్నూర్ గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ వైద్య నరేశ్ గ్రామంలో స్థానిక మహిళల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. 50 మంది మహిళా కూలీలకు గొడుగులను అందించారు. స్థానిక నాయకులు వేల్పుల రాజ్‌కుమార్, తోట ప్రశాంత్, నార సత్తయ్య పాల్గొన్నారు.

ముత్తారం: కేశనపల్లిలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం మాట్లాడారు. సింగిల్‌విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, నాయకులు బియ్యని శివకుమార్, వజీద్‌పాషా, విజయ్, బక్కతట్ల కుమార్, గాదం శ్రీను, చిందం సదానందం, చెలుకల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: సెంటినరీకాలనీలోని శ్రీపాద భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాటం సత్యం, తోట చంద్రయ్య, గంట వెంకటరమణారెడ్డి, మైదం వరప్రసాద్, తులసిరాం, తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు వైనాల రాజు, నాయకులు బాద్రపు శంకర్, కోలేటి మారుతి, చొప్పరి శేఖర్, చిగురు మొండయ్య, పిడుగు శంకర్, అనవేన వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ధర్మారం: నివాళి అర్పిస్తున్న నాయకులు



సెంటినరీకాలనీలో..



కమాన్‌పూర్‌లో..



మంథని: కార్యకర్తను అభినందిస్తున్న శ్రీధర్‌బాబు



బసంత్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ముత్తారం: కేశనపల్లిలో..

ఉపాధి శిక్షణతో రాణించాలి



సర్టిఫికెట్లు అందుకున్న మహిళలతో జీఎం శ్రీనివాస్, అధికారులు

గోదావరిఖని: సింగరేణి ప్రాంత మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా యాజమాన్యం ముందుకు సాగుతోందని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌సీవోఏ క్లబ్‌లో 2022–23లో వృత్తి శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రస్తుత సమాజానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ వివిధ ఫ్యాషన్‌తో కూడిన డిజైన్ కోసం ముందుకొస్తున్నారని, ఈ క్రమంలో కుట్లు, అల్లికలు, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్ లాంటి వాటి శిక్షణకు డిమాండ్ పెరిగిందన్నారు. ఇలాంటి కోర్సులను నేర్పించేందుకు యాజమాన్యం ఖర్చుకు వెనకాడకుండా శిక్షణ ఇస్తోందని అన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధతో మెళకువలు నేర్చుకొని ప్రావీణ్యం సాధించి సొంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. మహిళల కోసం నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో పాల్గొని జీవితంలో రాణించాలని సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి అన్నారు. పర్సనల్ ఏజీఎం లక్ష్మినారాయణ, సేవా కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్ డి.కిరణ్‌బాబు, ఏఐటీయూసీ నాయకుడు రంగు శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, సేవాసమితి కోఆర్డినేటర్ మేడి తిరుపతి, కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటర్ నగునూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వేలానికి వ్యతిరేకంగా సదస్సు

గోదావరిఖని: బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సదస్సు నిర్వహిస్తున్నట్లు టీబీజీకేఎస్ కేంద్ర అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి ఒక ప్రకటనలో తెలిపారు. బొగ్గు గనుల వేలం, సింగరేణి, తెలంగాణ భవిష్యత్తు అంశంపై సదస్సు కొనసాగుతుందని, ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

వీధి దీపాలు అమర్చండి

పెద్దపల్లిరూరల్: పెద్దబొంకూర్ వెళ్లే రాజీవ్ రోడ్డు నుంచి గ్రామంలోని ఆటో స్టాండ్ వరకు విద్యుత్ వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు మిట్టపల్లి శ్రీనివాస్, కలవేన రవి, రాజయ్య తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. పనుల నిమిత్తం పొరుగు ఊళ్లకు వెళ్లి ఇంటికి వచ్చేటపుడు చిమ్మచీకట్లో భయభయంగా వెళ్లాల్సి వస్తోందని వాపోయారు.

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అడుగులు

పెద్దపల్లిరూరల్: ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎస్సారెస్పీ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. 7.78 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో ప్రతిపాదనలు తయారు చేయాలని, దేవికొండ రిజర్వాయర్ నుంచి ఎత్తిపోతల ద్వారా నీరు సరఫరా చేసేలా ఇందులో ఉండాలని ఆయన సూచించారు. సీఈ సుధాకర్‌రెడ్డి, ఈఈ ప్రకాశ్‌రావు, జేఈ హరీశ్, మోతె ప్రాజెక్టు మేనేజర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. కాగా, ఎమ్మెల్యే స్థానిక 24, 25 వార్డుల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటారు. మున్సిపల్ కార్యాలయంలో ఐదు ట్రాక్టర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ మమతరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కమిషనర్ వెంకటేశ్, కౌన్సిలర్లు మల్లయ్య, కార్తీక్, మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

అమ్మవారికి గోరింటాకు

మంథని: మంథనిలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో గోరింటాకు అలంకరణ ఉత్సవాన్ని పండుగలా జరుపుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు అలంకరిస్తే వర్షాకాలంలో మహిళలకు అనారోగ్య సమస్యలు దూరమవుతాయని నమ్మకం. ఈ క్రమంలోనే మొదట అమ్మవారికి ఓడి బియ్యం, ప్రత్యేక పూజలు, అర్చనలు చేసిన మహిళలు.. గోరింటాకును సమర్పించారు.

మొక్కల పెంపకానికి కసరత్తు

రామగుండం: ప్రస్తుతం వర్షం కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల ప్రధాన రహదారిలో అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం ఉపాధి కూలీలతో గుంతలు తవ్వుస్తున్నారు. అంతర్గాం ఎంపీడీవో ఎంఏ అలీం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఉపాధి కూలీలు తవ్వుతున్న గుంతలను పరిశీలించి పలు సూచనలు, సలహాలిచ్చారు.

విద్యుత్ స్తంభం తొలగింపు



స్తంభాన్ని తొలగించిన మున్సిపల్ సిబ్బంది

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మేడిపల్లి రోడ్డులో ప్రమాదాలకు నిలయంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. సోమవారం సాక్షిలో ప్రమాదాలకు నిలయంగా మేడిపల్లి రోడ్డు అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. మున్సిపల్ అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించారు.

సాక్షి స్పందన

స్తంభాన్ని సరిచేసిన అధికారులు



స్తంభం వద్ద ట్రాన్స్‌కో సిబ్బంది

పాలకుర్తి: రామారావుపల్లి గ్రామ శివారులో గాలిపెల్లి దుర్గయ్య పొలంలో ఒకపక్కకు వంగి ఉన్న విద్యుత్ స్తంభాన్ని సోమవారం విద్యుత్ అధికారులు సరిచేయించారు. విద్యుత్ స్తంభాన్ని సరిచేయండి సారూ అనే శీర్షికన సాక్షిలో సోమవారం ప్రచురితమైన కథనానికి మండల ట్రాన్స్‌కో ఏఈ వంశీకృష్ణ స్పందించారు.

సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలి

గోదావరిఖని: బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలని ఏఐటీయూసీ కేంద్ర ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ డిమాండ్ చేశారు. బొగ్గుగనుల వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నూతన బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం సింగరేణి ఇవ్వకుండా వేలం వేయడం సరికాదని ఎల్లాగౌడ్ అన్నారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలోని బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించిందని ఆరోపించారు. నాయకులు సంకె అశోక్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, ఏగోళపు శంకరయ్య, నేరెళ్ల తిరుపతి, సిర్ర మల్లికార్జున్, నంది నరేశ్, శేషాల మల్లయ్య, సురేశ్‌బాబు, కొప్పుల లింగయ్య, బి.నరేశ్, మేకల క్రాంతికుమార్, కొరిమి శ్రావణ్‌కుమార్, పోలు మల్లేశ్, సొతుకు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నాయకులు జిగురు రవీందర్, ప్రకాశ్, కందుకూరు రాజారత్నం, అన్నారావు, గంధం సాంబశివరావు, మదన్‌మోహన్, జాడి మోహన్, పిల్లి రాజేందర్, రమేశ్, పిడుగు రమేశ్, జాడి ఆంజనేయులు, పుల్లయ్య, పోశన్న, సంపత్ రెడ్డి, సూర్యతేజ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బేకరీపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

మంథని: నిబంధనలకు విరుద్ధంగా, పరిశుభ్రత పాటించకుండా కొనసాగుతున్న మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారి పెట్రోల్ బంక్ ప్రధాన కూడలిలోని బేకరీ, స్వీట్ హౌస్‌లపై చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీకి మంథని కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. బీసీ సెల్ అధ్యక్షుడు మాచిడి రవితేజ, జిల్లా ఉపాధ్యక్షుడు మంథని సురేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, ఎన్ఎస్‌యూఐ డివిజన్ అధ్యక్షుడు సందీప్, వార్డు మాజీ సభ్యుడు రాజుగౌడ్, నాయకుడు లైశెట్టి రాజు ఉన్నారు.

ఎమ్మెల్యే ఠాకూర్ సుడిగాలి పర్యటన

రామగుండం: ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం 1, 20, 21, 22వ డివిజన్లలో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత కార్పొరేటర్ కౌశిక లత ఎమ్మెల్యేను కలిశారు. బైపాస్ నుంచి హౌసింగ్ బోర్డు, జీరో పాయింట్ నుంచి మల్యాలపల్లి సబ్ స్టేషన్ వరకు డ్రైనేజీ, డబుల్ రోడ్డు నిర్మించాలని, కమ్యూనిటీహాళ్ల టెండరు ప్రక్రియ పూర్తిచేయాలని, జెన్‌కో ఆధ్వర్యంలోనే కొత్త విద్యుత్ కేంద్రం స్థాపించాలని కోరారు. కార్పొరేటర్లు ముదాం శ్రీనివాస్, అఫ్రీన్ ఫాతిమా, కన్నూరి సతీశ్‌కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్, నాయకులు ఈసంపెల్లి అంజులు, మహ్మద్ ఉస్మాన్ షరీఫ్, సిరిశెట్టి సతీశ్‌గౌడ్, తహసీల్దార్ కుమారస్వామి, నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్లు నిర్మించండి

బైపాస్ రోడ్డు నుంచి గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం వరకు సర్వీసు రోడ్లు నిర్మించాలని మక్కాన్‌సింగ్‌ఠాకూర్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో హెచ్‌కేఆర్, ఆర్ అండ్ బీ, రెవెన్యూ అధికారులతో సర్వీస్ రోడ్ల నిర్మాణంపై సమీక్షించారు. రెండు నెలల్లో పనులు పూర్తిచేయాని హెచ్‌కేఆర్ అధికారులకు సూచించారు.

భద్రతా ప్రమాణాలు పాటించాలి

జ్యోతినగర్: రాజీవ్ రహదారిపై హెచ్‌కేఆర్ సంస్థ భద్రతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సూచించారు. ఎన్టీపీసీ అధికారులు, తహసీల్దార్‌తో కలిసి ఆయన రాజీవ్ రహదారిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎన్టీపీసీ ఏజీఎం(హెచ్ఆర్)బిజయ్‌కుమార్ సిగ్దర్, తహసీల్దార్, పోలీసు తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్ డే జయప్రదం చేయాలి

పెద్దపల్లిరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 10న డిమాండ్స్ డే నిర్వహిస్తున్నట్లు, జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు అన్నారు. అప్పన్నపేట గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు నరేశ్, ముస్తఫా, రాజయ్య, శ్రీకాంత్, రాజేశం, శ్రీనివాస్, నర్సయ్య, చంద్రయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై, కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా జూలై 10న కోరికల దినంగా పాటించనున్నామని సీఐటీయూ ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం కుందనపల్లి ఐవోసీఎల్ డిపో కార్మికులతో డిమాండ్స్ డే కరపత్రాలను ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, భిక్షపతి, ఐవోసీఎల్ కార్మికులు సంపత్, రవి తదితరులున్నారు.

మైదానం.. మురికికూపం



ఇది జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో వర్షపు నీరు నిలిచి ఇలా మురికికూపంగా మారింది. విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు మురికికూపం ఆటంకంగా మారింది. అంతేకాదు.. రోజూ వాకింగ్ కోసం స్థానికులు ఇక్కడకే వస్తుంటారు. వారికీ అంతరయం కలిగిస్తోంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానికులు, కళాశాల సిబ్బంది విన్నవిస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి

కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న యాజమాన్యం

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2, ఏపీఏలో యాజమాన్యం ఎల్లో, రెడ్ కార్డు పేరుతో కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ సర్క్యులర్లను జారీ చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకుడు వైవీరావు అన్నారు. సోమవారం అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. జూపాక రాంచంద్రం, ఎం ఆర్సీరెడ్డి, వెంకటస్వామి, గంగాధర్, రాజు, సాధిక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: గుర్తింపు యూనియన్‌కు ఎలాంటి సమాచారమివ్వకుండా సింగరేణి యాజమాన్యం జారీ చేస్తున్న రెడ్, ఎల్లో కార్డులు కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ అన్నారు. ఆదివారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు ప్రకాశ్, రాజారత్నం, బుర్ర తిరుపతి, అన్నారావు, సాంబశివరావు, మదన్మోహన్, రాజేందర్, రమేశ్, మోహన్, ఆంజనేయులు, పుల్లయ్య, సంపత్‌రెడ్డి, పోషం, సూర్యతేజ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి: వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మట్టి రోడ్డుకు కోత.. నిలిచిన రాకపోకలు

ముత్తారం: ఓడెడ్ మానేరు వంతెన నిర్మాణ సమీపంలో రవాణా కోసం పోసిన తాత్కాలిక మట్టి రోడ్డు వరద ఉధృతికి సోమవారం కోతకు గురైంది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య ఓడెడ్–గర్రెపల్లి మానేరులో పోసిన మట్టి రోడ్డు కోతకు గురవ్వగా.. ఆ రెండు జిల్లాల ప్రయాణికుల రవాణా స్తంభించింది. రూ.కోట్లతో వెచ్చించిన వంతెన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో.. ప్రయాణికులు, స్థానికులు అవస్థలు పడుతున్నారు.

